# 'కర్రోడి బొజ్జ

తులసీకృష్ణ

'అదిగో.. అనుకుంటుండగానే వచ్చింది చూడండి గబ్బిలంబు' అనింది రెడ్డమ్మ అక్కసుగా.

"అమ్మ యెనకబడే తిరుగుతాది. దీనికేం రోగమో మద్దాన్నం కూడు తెచ్చే దాకా గుడిసెకాడ వాన్ని చూసెట్టుకు నుండకూడదూ....చెప్పనాతిముండ. అమ్మ రావడమే అంబలి పొద్దుదాటినాక. అమ్మ యెనకాల యిదొకటి తిరిపి దూడ మాద్రి తగులుకుని." అనింది కోడలు బాలమ్మ. రెడ్డమ్మ జవిరిమీద వేసిన మంచంలో కూకుని. కుడికాలు మడతపెట్టి మంచంలోనే వుంచుకుని, యెడంకాలు నేల మీద మోపి, బుజంమీద సెలగోలు వేసుకు నుంది. (ఆమె ఇప్పుడే బరెగొడ్లను బెటికితోలి వచ్చింది).

బాలమ్మ....తల దువ్వి జడవేసుకుంటూ, గోడకున్న అద్దంలో నిలువునా జూసుకుంటూ. ఒకడుగు వెనక్కివేస్తూ, రెండడుగులు ముందుకేస్తూ, జడ ముందుకేసి చూసుకుంటూ, అద్దంలోనే బోడిబొమ్మను

ఇంగెవరన్నా నిన్ను పనికి పిల్చుకుంటారేమే నాగీ?"

"ఎవరన్నా దీన్నెందుకు పిల్చుకుంటారు? బాగా పన్జేసేవాళ్ళనే పిల్చుకుంటారు. మనగ్గతిలేకనే దీన్ని పిల్చుకుంటున్నాం." బాలమ్మ అప్పటికి జడ పని పూర్తయినట్లు వెనక్కి పడవేసుకుంది. దువ్వెనతో ముంగురుల్ని మెత్తగా ఒత్తుకుంటూ, చిత్తారిపని చేస్తోంది. రెడ్డమ్మ కోడలు పక్కకు వోరగా చూసింది. కోడలింకా అద్దంలోనే వుంది.

"మనగ్గతిలేక కాదు. దానిగ్గతిలేదని పిల్చుకుంటున్నాం. చురుగ్గా, కరుగ్గా అని మెతుకులు చల్లితే కాకులకొదవా?" అంది గర్వంగా.

బోడి, వాళ్ళమ్మ నాగికెదురుగ్గా. వడ్లరాశికి యెడంగా, గాటిపాపల దగ్గర కంబాని కానుకుని నిలబడింది. దాని కుడి పక్క చంకలో కర్రోడున్నాడు. గుమ్మంగుండా పరుగెత్తుకొచ్చిన లేత యెండ వడ్లరాశిపై కెక్కి "జారుడు ఆట" ఆడు

వొత్తగా కారం కూరుతోంది, "నేను పన్జేయలేన్దాన్ని. కూల్దండగదాన్ని. నా తల్లులారా, నన్నొదిలేయండి. మీకు పది యేం దండాలు పెడ్తాను. అంటే వొదుల్తారా? అసలు తనట్టా అడగడానికన్నా వుందా? వొట్టి కటం సేయిచ్చుకునేదీ వోళ్ళే వొట్టిమాటలు సెప్పేదీ వోళ్ళే?

బోడి కర్రోన్నెత్తుకుని కంబాని కానుకుని అజంతా. ఎల్లోరాల్లా (లేని) శిల్పంలా నిలబడి, చూపు చివర్లతో అటు రెడ్డమ్మనూ, ఇటు బాలమ్మనూ. పలచగా తాకి........తాక్క యింకెందుకో మూటిగా చూస్తోంది. బోడికి పన్నెండూ, పదమూడేళ్ళుంటాయి. అయితే. ఆ వయసుకు వచ్చే అంచులు తీరలేదు, బోడింకా బోడిగానే వుంది. దాని ఈడువాళ్ళంతా పనికి పోతూంటే, దానికి మాత్రం పనికి పోవడానికి వీలేదు. మొదట్లో... దానికీ పనికి పోవాలని యెంతో కోరిగ్గా వుండేది. కాయ లేరనో, కలుపు పీకనో. తనూ పనికిపోయి

చూసి ఆ పెమాట అనింది. రెడ్డమ్మ, 'అనుకుంటుండగానే .......' అనేప్పటికి బోడిని గురించి మాత్రం అనుకోలేదు. కోడలు అద్దంలో జూసుకోడం చూస్తోంది. ఒడినిండా డబ్బుతో, ఒంటినిండా బంగారంతో బరువుగా, పరువుగా వచ్చిన కోడలు వీసమెత్తు మాట విసిర్తే. తననూ, తనమాటనూ కట్టగట్టి వీధిలో విసరేస్తుంది. ఇద్దరు పిల్లలు పుట్టిన దీనికింకా ఈ యేషికాలేంది? మంచంలో కూకుని, కుంపటి మీద్రి మండిపోతున్న రెడ్డమ్మ కోడల్నినాలనుకున్నమాట బోడిమీదకక్కేసింది. అత్త తనను గురించి యేమనుకుంటూందో తెలీని కోడలు మాటకలిపింది. దాన్తో, కోడలు మీద కోపం తగ్గింది అత్తకు. ఫరవాలేదు ... యెన్నియేషికాలేసినా లాభం నష్టం గమనించడంలో జాగర్తగానే వుంది. ఆ రుజావు దొరకడంలో, అత్తా కోడలూ కలిసినారు.

"మేం గాబట్టి యేదో పిల్లతల్లి.... మొగదిక్కులేని ముండరాలు పాపం! అని పనికి పిల్చుకుంటున్నాంగానీ. ఈ వూళ్ళో

కుంటోంది. గాటిపాపల వారన ఉన్న రొచ్చుగుంతల చుట్టూ ఈగలు జుముమంటున్నాయి, గుంతల్లోపలున్న రొచ్చు మాగుడు వాసన చిక్కగా ముక్కుల కెక్కుతోంది. పిల్లలకోడి పేడ కాళ్ళతో వడ్లరాశి అడుగున చిదుగుతూ పిల్లల్ని కేకేసి పిలుస్తోంది. దూది బొమ్మల్లాంటి పిల్లలు తల్లిచుట్టూ చుట్టుకున్నాయి. దువ్వ తలమీద పడకుండా, చిరుగుల చెంగు కప్పుకుని. చేటతో వడ్లు ముంచుకుని చెరుగుతోంది నాగి. రెడ్డమ్మ మాటలు నాగి మనసును చెరుగుతోన్నాయి. "ఈ వూళ్ళో ఇంగెవరన్నా నిన్ను పనికి పిల్చుకుంటారేమే!" ఎట్టా పిల్చుకుంటారు? పిల్చినప్పుడు రెడ్డమ్మ పోనిచ్చింది గనుకనా? ఆమెకు మూడొందల రూపాయలు కట్టి యెవరు యిడిపించుకుంటారు తనను? పద్దైదేండ్లు కట్టం సేసిన మొగుడే. తననూ తన పెండ్లాన్నీ యిడిపిచ్చుకోలేక పానం యిడిసినాడు. రెడ్డమ్మ పాటకు బాలమ్మ దరువింగా బాగుంది! అత్త మెత్తగ్గా కోత పెడుతూంటే, కోడలు

గింజలో, పెసలో తెచ్చి తల్లికిస్తోంటే.... "అబ్బ! యెంత బాగుంటుందో అప్పుడు!" అనుకునేది. "అమ్మా! నేనూ కూలికి పోతానే" అని గోముగా అడిగేది. "వద్దులే కర్రోన్నెత్తుకోవద్దూ" అనేది అమ్మ. "కర్రోన్ని వొక్కరోజు నువెత్తుకోయే" అని జాలి జాలిగా అడుగుతుంది. జాలి జాలిగా అడిగినా అమ్మ జాలిపడదు. పైగా కసురుకుంటుంది. 'ఒక్కరోజు యెత్తుకోడంకాదు. యెన్నాళ్ళయినా యెత్తుకుని గుడిసెలో పండుకుంటాను. కూడు నువ్వు తెచ్చి పడేసేటయితే ఇంగేం బదనాయం? అదిగాదు బయం. రెడ్డమ్మ కాడికి పనికి పోవాల్నా? లేదా? వానెత్తుకుని పనెట్టా సేసేది? వద్దులేయే తల్లీ నువ్వు పనికి పోకపోయినా బతుకుతాం. నేను రెడమ్మగారి పనికి పోకపోతే మాత్తరం బతకలేం. బోడి యెన్నిసార్లు పనికిపోతానని బతిమాల్నా. వాళ్ళమ్మ నాగి అనేమాట అదే! రెండు మూడేండ్లు గడిచినా.... ఇప్పటికీ అదే ఇచ్చింది! అయితే... .... ఇంతకు ముందున్న పనికి పోవాలన్న బలమైన కోరిక రానురానూ, బోడిలో అణిగి

పోయింది. తనతోటి పిల్లల మాద్రి తనూ పొలాల్లోకి పనికిపోవడానికి లేదు ఒక రోజుగూడా.. ఒక్క రోజంటే వొకటే రోజు పోవడానికి గ్గూడా లేదు. "పెండ్లికొక్కాదు, తిర్నాలకొక్కాదు, ఆకిరికి పలిమా ఆటకొక్కాదు. ఒక్క రోజు పనికి పోతానంటే వల్లగాలేదు" పగలంతా, యెవ్వరూ వుండని ఇండ్ల మధ్య తిరిగి తిరిగి, విరాళను మోసినట్లు కొడ్రోన్ని మోసి....మోసి ఇప్పుడు బోడి మారిపోయింది. ఉత్సాహంలేని, వొట్టి మొద్దుగా వుంటుంది. పనికి పోవాలనుకోడంకాదు, బొమ్మన్నా పోదన్నట్టుగా వుంటుంది. "నీకేం ప్రమాదం పట్టిందే! యెంత పిలిచినా పలికి చావవు!" అని తిడుతూంటుంది నాగి. ఇంకా కోపమొచ్చినప్పుడు, కొడుతుంది. అప్పుడు మాత్రం యేడుస్తుంది బోడి. "వాడేమో రోగి ముండాకొడుకు. నువ్వేమో మొద్దు ముండవు. అబ్బదేమో

---

మద్రాసు హైకోర్టులో భాష్యం అయ్యంగారు వాదిస్తూ ఉండగా ఆంగ్లేయ జడ్జి అడ్డంవచ్చి, "మీరు వాదించటం అనవసరం. మీ మాటలు ఈ చెవిలోనుంచి వింటూంటే ఆ చెవిలోంచి బయటికి పోతున్నాయి" అన్నాడు. అయ్యంగారు, "అందులో ఆశ్చర్యమేముందండీ! ఆ రెండు చెవులకీ మధ్య ఏమయినా ఉంటేగా" అని దెబ్బకొట్టేడు.

---

అటపాయె! బతికున్న నేనా....బాకిల్తోనే సచ్చిపోతి" అని నాగి యేడుస్తుంది. అమ్మ యేడుపు మొదలవుతూనే, బోడి తన యేడుపు ఆపుకుంటుంది, బోడి చంకలో వున్న కొడ్రోడు కళ్ళు తెరుచుకున్నాడో మూసుకున్నాడో చెప్పడం కష్టం. వాడి వయస్సు చెప్పడం అంతకంటే కష్టం. "వాళ్ళనాయిన చచ్చినాక పుట్నాడు" అంటుంది నాగి. కొడ్రోడి వయస్సు ఆ ఆధారంతో తేల్చవలసి వుంటుంది. కనుక్కోవాలంటే వాళ్ళనాయిన చచ్చిపోయినాక, కొడ్రోడు పుట్నాక, నాగి, బోడీ యెట్లా బతికినారో చెప్పడం కష్టం కాదు.... అసాధ్యం! వాడు పుట్టి, ఆర్నెల్లవయస్సు వచ్చింది మొదలు బోడిచంకకు అతుక్కున్నాడు కాయమాద్రి. దాన్తోపాటే పుట్టినట్లు! ఎప్పుడో రాత్రిళ్ళు వూడిపోతాడేమోకానీ, మిగతాప్పుడంతా బోడిమీదనే వుంటాడు.

"మీ యమ్మవచ్చి తూమెడు వడ్లన్నా చేసిందోలేదో, అప్పుడే దూకితివి. యింటికొరుంతటానికి నీకేం దొబ్బులయిందే!


# సెక్స్ బలహీనతలకు ఆయుర్వేదంలో



రసాయన, వాజీకరణ చికిత్సలు అద్భుతమైన ఫలితాలనిస్తాయి. విద్యావంతులైన ఆయుర్వేద చికిత్సకుల ద్వారా సెక్స్ బలహీనతలకు చికిత్సపొంది దాంపత్య జీవితం ఆనందమయం చేసుకోండి.



పోస్టు ద్వారా కూడా చికిత్స కలదు.

**డా॥ పి. వి. కె. రావ్, B.A.,**

సెక్స్ స్పెషలిస్ట్, వైద్య విద్వాన్, వైద్యాచార్య

**రావూస్ క్లినిక్**


టి. బి. రోడ్ : : తెనాలి.

ఫోన్ : 700.

SUVARNA

ఈళ్ళు తిట్టడం మానరు. బోడి అట్లా నిలబడి చూస్తోనేవుంది. వాళ్ళ తిట్లు, అమ్మ కోపం, ఇవేవీ గమనించడంలేదు. లోపలింటి గుమ్మంవించీ బాలమ్మ కొడుకు తప్పటడుగుల్తో బైటకొచ్చినాడు. బోడి దిక్కు-చూసి నవ్వుతూ చెయ్యూపినాడు. బోడి అట్లనే చూస్తోంది, తెల్లగా. బొద్దుగా........ మిసమిసలాడ్తోన్నవాణ్ణి, వొక్క-సారిగానీ యెత్తుకుంటే. యెంత మెత్తగా, యెట్లావుంటుందో!

"ఏమిటే వాన్నట్టా సూత్తన్నావు? దిష్టికొట్టేవే!" అని తప్పూసాకసన్నట్లుగా నవ్వు కలిపింది రెడ్డెమ్మ. బాలమ్మ సింగారం ముగించుకుని, కొడుకునెత్తుకుని ముద్దు పెట్టుకుంది. "లాలపోసుకుందు పా. నాయినా!" అని వాని పొట్టమీద తన మొకం రుద్ది కిలకిలా నవ్వుతోన్న వాణ్ణి భుజం మీద, పీపు మీద వేసుకుని ఆడిస్తోంది. బోడి చోద్యంగా చూస్తోంది. ఎన్నాళ్ళయిందో అనుకుంటోంది. వొక్క-సారి యెత్తుకుని యెట్లావుంటుందో చూడాలని. చూస్తేనే దిష్టికొడుతుందని తిడుతోంటే యెత్తుకోడానికిస్తారా? అట్లాటి వాణ్ణి యెత్తుకోవంటే యెప్పుడూ



ఇంతకుముందు కోడలన్నమాట ఈ సారి అత్త అందుకున్నది. 'అదేమొయిన పన్జేసి అమ్మ ఆయాసపడ్తదని, అలుపు తీర్చదానికనొచ్చింది బిడ్డ! లేక మద్దన్నమయింది బువ్వతిందామనొచ్చిందో'

నాగికి బోడి మీద కోపమొచ్చింది. 'రెడ్డమ్మగారింటికి నువ్వు రావొద్దు. ఆయమ్మ పని కుంటయితదని తిడతాది' అని పొద్దున చెప్పివచ్చినా రోజూ రావడం మానుకోదు. ఇది రావడం మాన్లేదు గదా ని



"దీపావళి గుమ్మటాలు"

చిత్రం : వెల్లటూరి పూర్ణానందశర్మ, వెల్లటూరు

మెత్తుకోవచ్చు, ఇసుగే రాదు. ఆ పిల్ల వాన్ని తల్చుకున్నప్పుడల్లా కర్రోడు పేద పురుగులా కనబడతాడు బోడికి. ఆ పిల్ల వాడెప్పుడూ నవ్వుతోనే వుంటాడు. కర్రోడికి నవ్వు రానేరాదు.

బాలమ్మ రెండు చేతుల్తో కొడుకు నడిమి పట్టుకుని గుండెకు హత్తుకుంది. బోడి చేయి చంకలో వున్న కర్రోడిచుట్టూ బిగుసుకుంది. వాడి యెముకలు నొప్పిపెట్టి "గీ"మన్నాడు.

"అ...అదో! వాన్నెదిపించి అమ్మ దగ్గర్నే దిగ్గుంటి పోవద్దని మొత్తేసింది."

"నే చెప్పలేదూ నాగి ఇయ్యాల పద్దు పెపిపట్టే, రేపు మనం మిషన్కు వట్టెచ్చి నట్టే"

"ఎద్దులకు పని పుసిలేదని వాడొకపక్క యెగిరి పడుతుంటే ఎట్లనో పెప్పి రేపొక పూటకు మిషనేయిచ్చి దానికి పంపుదామనుకుంటె. రోజూ.......రోన్ని రోన్ని దంచమంటే, ఒడనొప్పి. ఆడ నొప్పి అంటవు. మిషన్కే పోతాం పెయ్యమంటే ఇట్లా! కటంలో మొల్తుండొచ్చుగాని, కంచంలో మొల్తుండకూడదు మళ్ళా. నీ మొగుడికి, నీకూ యెప్పుడో బాకీవున్నట్టే"

'రావొద్దని పెత్తే మళ్ళెందుకు పచ్చి నావే ముదనష్టపుందానా, వాడేడ్సకపోయినా యెత్తుకొంతా వేమే!' నాగి. బోడి జుటుపట్టుకుని గుంజి. తలకాయ కంబానికేసి కొట్టింది. కోపంతీరక వీపున గభీ గభీమని గుద్దింది. బోడీ, కర్రోడూ ఇద్దరూ యేడుపందుకున్నారు. 'ఫో.... ఇక్కన్నించీ పొవ్వు... (కంఠం) లోనరాలూ కడుపులో పేగులూ తెగేట్లు అరిచింది నాగి. 'ఓసి నీరోసం కాలిపోనూ. దాన్తలకాయ పగలకొట్టివిగదనే! పని గానీమన్నందుకు ఇంత మంటయితే... .... బాగా నేవుంది సంబడం, ఊరకుంటే పుత్తముండా. యేమన్నా అంటే యెదవముండా! బాగుందే వాటం.'

నాగి మాట్లాడకుండా తనపని చేసుకుంటోంది.

* * *

రెడ్డమ్మగారింట్లో ఇప్పుడు పసుల్తీతగాడు లేడు, పరారీ అయినాడు. చీకట్నే వచ్చి గొడ్ల కాడ పేడా, రొచ్చూ యెత్తడం నాగిపంతే. ఇప్పుడు కర్రోడు లేనందువల్ల బోడి కూడా పొద్దున్నే వచ్చి ఆ పనిలో అమ్మకు సాయపడుతుంది. ఇప్పుడు కూడా బోడి ఎవరికన్నా పొలం పన్లకు పోవడానికి లేదు. రెడ్డమ్మగారికి పసుల్తీతగాడు దొరికేదాకా పేడా, రొచ్చూ తియ్యాలిగదా. పొద్దుపొడిసేతలికి గొడ్ల కాడ కసువుండకూడదు. కాపోనికి దరిదరం అంటుంది రెడ్డమ్మ. అంత పని తెల్లారేతలికి నాగి వొక్కతీ పెయ్యలేదు. అందుకు బోడిని తోడుగా పిలుకొస్తుంది. బోడి రోజూ బాలమ్మ కొడుకును చూస్తూనే వుంది. 'కర్రోడు చచ్చిపోతే బాగుంటుంది' అని అప్పుడప్పుడూ వాడు బతికినప్పుడు అనుకుంది. తీరా వాడు చచ్చిపోయినాక అనుకున్నంత బాగా లేనట్లుంది. ఇట్లా యెందుకుందో బోడికి తెలీదుగాని. కర్రోడెట్లా చచ్చిపోయినాడో అదిమాత్రం బాగా గుర్తుంది.

* * *

"అమ్మా! రేపు పనికి రాలేను" అంది నాగి.

"ఏం! ఏమయింది! ఇంటికాడ పందుకుంటవా!!" అనడిగింది రెడ్డమ్మ. అప్పటికే కోపమొచ్చింది ఆమెకు.

"కర్రోడికేం బాగాలేదు. ఆసుపత్రిల చూపిచ్చుకుందామని, అట్టనే నాల్రోపాయలు లెక్కకూడా."

"ఊఁ.... లెక్క అడగందెవ్వర్లే గానీ, వాని కేమొచ్చిందిప్పుడు?"

పక్కనున్న బోడి చంకలో వున్న కర్రోన్ని అట్లా చూసింది.

మూసినకళ్ళు తెరవలా .... కడుపు కేం బెట్టినా కక్కుకుంటాడు" రోగాన్ని వివరించింది నాగి.

"ఏం? మామూలుగానే వున్నాడే' అని కళ్ళు చిట్లించి, ఆశ్చర్యంగానూ, అంతే పొడుగానూ మాట సాగదిసి. "కక్కుకోడ మంటే, కక్కుకోడూ మీరు నానా కంపె డితే!" అనింది కొంచెం యేవగింపు మొకం పెట్టి.

"మేం నానాకంపేం పెడతాం తల్లీ! మీరు పెట్టిన కూడు తప్ప మాకేముంది?"

"మేం పెట్టిన కూడేమల్లా, ఎక్కతొక్కి తిన్నా యింత మిగిలేట్టు పెడతాం. మీరు శక్తికి మించి తింటే మాకూడేం చేస్తాది? అహా అయితే కూడు పెట్టడం కూడా తప్పేనమ్మ!' అని దారి మార్చిన తర్కం యేస్తుంది. నాగి భయపడింది. ఇట్టా యెత్తుగడలేసి......అనువ తిత్లేదు. మాసుపత్రిలేదు మామూలయేదాకా పోడానికిలేదు అంటుందేమో.

"అప్ప తల్లీ ....మీరు పెట్నట్లు కూడు పెట్టేటోళ్ళు ఈ వూళ్ళో వుండరా?"

ఆ మాట అంటోన్నప్పుడు. యెన్ని సార్లో పడిన అరగడుపుల, పరగడుపుల బాధ వొక తట్టూ. అవసరం బాధ వొక తట్టూ. నాగిని వలిపినాయి. కండ్లలో నీళ్లూరినాయి.

'ఏందే?' అంటూ బాలమ్మ వచ్చింది.


'కొడుకు మూసినకళ్ళు తెరవలేదంట. కక్కుకున్నాడంట. రేపు అనువ తిరికి పోయి పెద్ద డాకరుకు చూపిత్తాదంట' అని చెప్పింది రెడమ్మ.

'వాడు కండ్లుతెరిచి చూసిందెప్పుడు? పుట్నప్పట్నించీ అటనే వున్నాడు' అని పెదవి విరిచింది బాలమ్మ. 'రెడమ్మ మళ్ళా కొంచెం గట్టిగా నవ్వి...." ఏంలేదుపోయే యెరిదానా, నీదంతా వొటనుమానం. అనువ తిరకు తిరిగి వచ్చి లెక్క కట్టి పెటుకుని, నీళ్ళమందు తెచ్చుకోడిమెందుకు? ఒకేల కక్కుకున్నాడనుకో.......

పిల్లోళ్ళు కక్కుకోడం పెద్ద జెమ్మాందమా? మొన్న మావాడింతేగదూ. ఒకటే మొయిన కక్కుకోడం; అందరూ అనువ తిరకు పొమ్మనేవాళ్ళే; బాలమ్మ గూడా భయపడింది ఏం భయంలేదని చెప్పి. వాముసూరి పోసేతలికి.. ఒక్క చేవొక్క పూట-సూడెట్లావున్నాడో! ఇదో బాలమ్మా ఇంట్లో దేవుని రూముకాడ వాముంది తీసుకిరా పాపం; నాగికిద్దాం. భయపడిచతోంది.


దీపావళి శుభాకాంక్షలతో






నిజమేలే.... పిల్లోళ్ళకు బాగ లేకపోతే బియమేమల్లి. ఇందులో నా పిల్లోడయినా, నీ పిల్లోడయినా వొకటే; నువ్వయినా, నేనయినా వొకటే...."

బాలమ్మ కాగితంలో కట్టి తెచ్చింది.

"ఇదో... బాగా నూరి నీళ్ళలో కలిపి తాపిచ్చు. తెల్లారేప్పటికి తేరుకుంటాడు. బియంలేదుపోయే, నే సెప్పినా సూడు మల్లి!"

రెడ్డమ్మా. బాలమ్మా చాలా మంచి వాళ్ళుగా కనిపించినారు బోడికి. అంతకు ముందు, రోజూ వూరికే తను వాళ్ళింటి కొచ్చినందుకు వాళ్ళు తిట్టిన తిట్లన్నీ మరిచిపోయింది. మరచిపోడంకూడాకాదు, అవెప్పుడూ జ్ఞాపకంలేదు. వాళ్ళ ఈ 'మంచితనం' మాత్రమే గుర్తుంచుకుంది బోడి.

రెడ్డమ్మ అంత హామీ ఇచ్చి, ఇచ్చిన మందుకు కర్రోడు కోలుకోలేదు, బోడి యెత్తుకో డానిక్కూడా వల్లగాకుండా మంచంలో పడిపోయినాడు. ఆనుపత్తిలకు తీసకపోయి చూపిచ్చుకుంటావని మళ్ళా అడిగింది నాగి.

"అమనికాలం. కళ్ళంలో మాసూల్లు. ఒక పక్కన పనుల్జీతగాడు లేకపాయె. ఉండు....పోదులే వుపిటూనుకుని. ఒక్క రోజుగాదు, నాల్రోజులు లేకపోయినా యెట్లానో మేం చేసుకుంటాం."

ఆ తర్వాత ఆసుపత్రికని వాగి అడగాల్సిన పనే లేకపోయింది.

* * *

బోడి, రెడ్డయ్య ఇంటి ముందర కసవూడుస్తోంది. బాలమ్మ కొడుకు. వీధి అరుగు యెక్కబోయి యెక్కడం చేతకాక, దిగడానికి భయపడిపోయి యేడుస్తున్నాడు. ఇంట్లోనించి యెవరూ రాలేదు. బోడి పొరక అక్కడే పడేసిపోయి అందుకున్నది. ఒళ్ళో .... మెత్తగా.... చల్లగా హాయిగావుంది. నాల్రోజులకింద, ఆ పిల్లవాడు కడుపు నొప్పి లేసి, కేకేసి వొకటే యేడ్పు. బాలమ్మ యేడుస్తోంది, రెడ్డమ్మ తత్తరపడుతోంది. అప్పుడే వూళ్ళో జనం పిల్లా పెద్దా పోగయినారు. ఎవరో కడుపు నొప్పేమో వాము పోసి చూడమన్నారు. "అట్టాంటివాట్తో పోదాది; ఆసుపత్తిరకు తీసుకపోదాం, ఒరే బండి" రెడ్డమ్మ వరుగెత్తి ఈదిలో కొచ్చి కేకేసింది. రామిరెడ్డి "టాకపేరు" పట్నంకెళ్ళొచ్చినాడు. మరుసనాడు మద్దినాలకు మళ్ళా అదే టాక పేరువించి దిగినారు.

నూర్రూపాయలు కర్సయిందనీ, పాడు డబ్బు పోయినా పిల్లవాడికి గండం తప్పి పోయిందనీ, తను అందనే ఆసుపత్తిరకు తీసుకపోబట్టి సరిపోయిందనీ, వచ్చిన వాళ్ళందర్తో రెండు మూడ్రోజులు సెప్పింది రెడ్డమ్మ.

బోడికెందుకో, ఆ మెత్తని... చల్లని... చిరునవ్వుల పిల్లవాన్నెత్తుకున్నప్పుడు 'కర్రోన్నెత్తుకున్నట్టు గ్యాపకమొచ్చింది. మా కర్రోడు సచ్చిపోయినాడు' అనుకుంది. కర్రోడు సచ్చినప్పుడు రాని యేడుపు అప్పుడొచ్చింది.

కర్రోడి చావులో... కర్రోడి చావుకంటే గొప్పదీ ఘోరమైన కారణమూ ఇప్పుడు, బోడి నేడిపిస్తున్నది. బోడి తన్నెత్తుకోడం ఇష్టంలేని పిల్లవాడు కాళ్ళా చేతులూ విదిలిస్తూ గట్టిగా అరిచినాడు. కిందికి దించేసింది. రెడ్డమ్మ ఆదుర్దాగా బైటికొచ్చిందప్పుడు,

"ఏమే, యేమయింది పిల్లవాడికి? యెందుకేడిపించినావు?" అనడిగింది. బోడి పలకలేదు.

"కింద పడ్డాడేమో, ఇక్కడేవున్నావుగా దేమే; పలికి చావవే" అప్పటికీ పలకలేదు.

"ఓసి నీయమ్మా; ఇంతగా పిలిచినా పలకవు. ఎంత పొగరే నీకు; దయ్యం లంజా...." బోడి తలమీద కొట్టడానికి చెయ్యెత్తింది రెడ్డమ్మ. బోడికట్టు కదలకుండా నిలబడింది. కళ్ళార్పకుండా చూస్తోంది. ముందుకు పడిన దాని చింపిరి జుట్టు సందున రెండుకళ్ళూ, బూడిద కుప్ప కింద రెండు నిప్పుల్లా వున్నాయి. రెడ్డమ్మ బలమైనచేయి హఠాత్తుగా ఆగిపోయి, అక్కన్నించి పడిపోయినట్లుగా వాలిపోయింది. పిల్లవాన్నెత్తుకోడం మరచిపోయి బెదిరినట్లుగా ఇంట్లోకి పోయింది. ఇంట్లోకి పోయినా, ఇంకా ఆమె గుండె కుదుటపడలేదు. బోడిని ఎప్పుడూ తిట్టలేదు. ఎన్ని సార్లు కొట్టలేదు... ఎప్పుడూ ఇట్లాలేదు బోడి. ఆ పిల్ల దాన్ని....ఆ పిచ్చిదాన్ని........ యేచెయ్యడానికి ఎందుకంత యెనకాడింది?" నిజంగా ఎందుకో దాన్జూస్తూనే బియమయింది మల్లి!"— ఎందుకు?

★

